ఆదివారం । తెలంగాణ
03 మే 2026
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

విద్యుత్ వినియోగంలో జాగ్రత్తలు పాటించాలి

కాటారం, ఏప్రిల్ 02(నినాదం):
విద్యుత్ వినియోగంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించడం తప్పనిసరని విద్యుత్ శాఖ డీఈ నాగరాజు అన్నారు. మండలకేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద విద్యుత్ భద్రత వారోత్సవాల సందర్భంగా పోస్టర్లను ఆవిష్కరించి పలు సూచనలు చేశారు. కూలర్లు స్విచ్ ఆన్లో ఉన్నపుడు వాటిలో నీరు పోయరాదని హెచ్చరించారు. ఇళ్లలో, వ్యవసాయ పంపెట్లు, బోరు బావుల వద్ద సర్వీస్ వైర్లు జాయింట్లు లేకుండా సురక్షితంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. పంటల కోత సమయంలో హార్వెస్టర్లను వినియోగించేటపుడు విద్యుత్ తీగలకు తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించారు. ఏదేని సమస్యలు ఉంటే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో ఏడీ బి.రమేష్, లైన్ఇన్స్పెక్టర్ ఎం. కిరణ్కాంత్, లైన్మెన్ శ్రీనివాస్, ఏఎల్ఎం శ్రీనివాస్, సిబ్బంది చంద్రశేఖర్, శ్రీధర్రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

నూతన పట్టు వస్త్రాలంకరణ వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ నేతలు

చింతపల్లి , మే 2 (నినాదం) మండలంలోని గొడుకొండ్ల జయ ఫంక్షన్ హాల్ లో నసర్లపల్లి గ్రామానికి చెందిన కనికటి సునిత బాబు యాదవ్ ల కుమార్తె, కుమారుడు శివ భార్గవి యాదవ్,భవేష్ శ్రేయాన్స్ యాదవ్ ల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, కేతావత్ భిల్యా నాయక్ లు శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు చిన్నారులను ఆశీర్వదించారు. వారి వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు సిమర్ల శ్రీను యాదవ్,పరమేష్ యాదవ్,దాసరి తిరుపతయ్య,సత్తార్, తదితరులు పాల్గొన్నారు.

దుశ్శాలను పరామర్శించిన ఎమ్మెల్యే

కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, మే 2(నినాదం)
హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అటవీ సంరక్షకుడు, పర్యావరణ వేత్త దుశ్శల సత్యనారాయణను సిర్పూర్ ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు శనివారం పరామర్శించారు. ఇటీవల మేకల కాపరుల దాడిలో గాయపడిన సత్యనారాయణ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని వైద్యులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సత్యనారాయణ 70 ఎకరాల స్వంత భూమిలో అటవీ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి పశుపక్ష్యాదులకు ఆశ్రయం కల్పించడం విశేషమన్నారు. ప్రకృతి పరిరక్షణలో చూపుతున్న నిబద్ధత అందరికీ ఆదర్శమని కొనియాడారు. ఫ్లోరైడ్ ప్రభావిత గ్రామాల్లో త్రాగునీటి సమస్య పరిష్కారానికి సత్యనారాయణ చేసిన కృషి ప్రశంసనీయమని తెలిపారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. టీఎన్ఎఫ్ సభ్యులు లవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సంస్థ ఆస్తుల పరిరక్షణ ప్రధాన లక్ష్యం

మంచిర్యాల, మే 2 (నినాదం): సింగరేణి సంస్థ ఆస్తుల పరిరక్షణ ప్రధాన లక్ష్యంగా సెక్యూరిటీ సిబ్బంది విధులు నిర్వహించాలని సింగరేణి చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్(కార్పొరేట్) బాలరాజు పేర్కొన్నారు. శనివారం సింగరేణి శ్రీరాంపూర్ ఏరియా సెక్యూరిటీ విభాగం పనితీరు, సంస్థ ఆస్తుల పరిరక్షణలో అనుసరించాల్సిన వ్యూహాలు, పోలీస్ శాఖతో సమన్వయం వంటి అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. శ్రీరాంపూర్ ఏరియా ఎస్ అండ్ పి సి విభాగం రోజువారీ కార్యకలాపాలు, ఎదురవుతున్న సవాళ్లపై విస్తృతంగా చర్చించారు. సంస్థ ఆస్తుల రక్షణ కోసం తీసుకుంటున్న చర్యలను ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ జక్కా రెడ్డి, మందమర్రి సెక్యూరిటీ ఆఫీసర్ రవి వివరించారు. ముఖ్యంగా స్క్రాప్ దొంగల సమస్య, వారిని పట్టుకున్నప్పుడు ఎదురవుతున్న ఒత్తిళ్లను వారు ప్రస్తావించారు. సింగరేణి ఆస్తుల పరిరక్షణే ప్రధాన లక్ష్యమని, అందుకు ఎస్ అండ్ పీసీ సిబ్బందితో పాటు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అలాగే సెక్యూరిటీ విభాగం, పోలీస్ శాఖల మధ్య సమన్వయం మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ జక్కా రెడ్డి, మందమర్రి సెక్యూరిటీ ఆఫీసర్ రవి, ఎస్ మరియు పిసి ఇన్స్పెక్టర్లు, జమేదార్లు, ఇంటలిజెన్స్ గార్డులు, ఎంటీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

తుమ్మిడిహెట్టి వద్ద అంబేద్కర్ ప్రాజెక్టు పునరుద్ధరణ

రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన సీనియర్ నాయకులు హర్షద్. విశ్వనాథ్

కాగజ్ నగర్, మే 2(నినాదం)
తెలంగాణ ప్రజల దశాబ్దాల కల, ప్రాజెక్టుల పునర్నిర్మాణంలో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి హయాంలో తుమ్మిడిహెట్టి వద్ద డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సృజన స్రవంతి పేరుతో పురుడుపోసుకున్న బ్యారేజీ నిర్మాణానికి, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ జవసత్వాలు నింపడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. బీఆర్ఎస్ పాలనపై అధికారంలోకి వచ్చిన తర్వాత, రాజకీయ లబ్ధి కోసమే తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును నామరూపాలు లేకుండా చేసిందని స్థానిక నాయకులు ఆరోపించారు. ఇక్కడి ప్రాజెక్టును కాళేశ్వరానికి తరలించి, రీ-డిజైనింగ్ పేరుతో లక్షల కోట్లు దండుకున్నారని, స్థానిక రైతాంగ ప్రయోజనాలను తాకట్టు పెట్టారని విమర్శించారు. తొమ్మిదేళ్ల పాటు అన్యాయానికి గురైన ఈ ప్రాజెక్టుకు కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి ప్రాణం పోయడం చారిత్రాత్మకమని వారు పేర్కొన్నారు. వైఎస్సార్ ప్రారంభించిన ఈ ప్రాజెక్టును ప్రస్తుత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని, తిరిగి అంబేద్కర్ పేరుతోనే ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించడం పట్ల స్థానిక కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి స్థానిక నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు హర్ష హుస్సేన్, కౌటాల మాజీ ఎంపీపీ బసర్కర్ విశ్వనాథ్ మరియు ఇతర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ ప్రాంతం మళ్లీ సుభిక్షం అవుతుందని, పేదల పెన్నిధి అంబేద్కర్ పేరు మీద నిర్మించే ఈ ప్రాజెక్టు ద్వారా వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఉపాధ్యాయుల చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్తు

మంచిర్యాల మే 2 (నినాదం):
ప్రభుత్వం విద్యా వ్యవస్థకు మొదటి ప్రాధాన్యత ఇస్తుందని, విద్యార్థుల భవిష్యత్తును ఉపాధ్యాయులు బాధ్యతగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పద్మనాయక కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్ లతో కలిసి ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో విద్యార్థుల సంఖ్య, సౌకర్యాల కల్పన పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అవసరమైన పూర్తిస్థాయి సౌకర్యాలను కల్పించడం జరిగిందని తెలిపారు. పాఠశాలలలో ప్రహరీ గోడ, త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు ఇతర సదుపాయాలు కల్పించడంతో పాటు నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించడం జరిగిందని తెలిపారు. లక్షెట్టిపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ సంవత్సరం దాదాపు వేయి మంది విద్యార్థులు చదువుతున్నారని, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలలలో చేరుతున్నారని తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో బెంచీలు, విద్యుత్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయడం జరిగిందని, అవసరం మేరకు బోధనేతర సిబ్బంది ఉన్నారని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో విద్యార్థులకు సదుపాయాలతో పాటు నాణ్యమైన విద్య బోధన అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు ఆసక్తిగా తరగతులకు హాజరయ్యేలా ఉపాధ్యాయులు మంచి వాతావరణం కల్పించాలని, వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించి విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ విద్యా సంస్థలపై నమ్మకాన్ని కల్పించాలని తెలిపారు. మంచిర్యాల శాసనసభ్యులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు బాధ్యత తీసుకున్నప్పుడే ఉత్తమ ఫలితాలు సాధించబడతాయని, కాగితాలపై లెక్కలు కాకుండా క్షేత్రస్థాయిలో పురోగతి సాధించాలని తెలిపారు. మంచిర్యాల విద్యారంగంలో రాష్ట్రంలో నెంబర్ వన్ గా నిలవాలని సూచించారు. ప్రైవేట్, కార్పొరేట్ ఉపాధ్యాయుల కంటే ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎన్నో నాణ్యత, అర్హత పరీక్షలను దాటుకొని ఉద్యోగం సాధిస్తారని, ఉపాధ్యాయులకు ఉన్న విజ్ఞానాన్ని విద్యార్థులకు అందించి తీర్చిదిద్దాలని తెలిపారు. 2 వేల 500 మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ పాఠశాల ద్వారా పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. నాణ్యమైన విద్యను అందించి సమాజ వ్యవస్థను అభివృద్ధి చేయాలని, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు సరైన మార్గదర్శకాలు అందించి పాఠశాలల ఫలితాల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేయాలని తెలిపారు.

పట్టణంలో ఘనంగా నియోజకవర్గ స్థాయి సమావేశం

నిర్మల్ ప్రతినిధి, మే 02 (నినాదం):
పట్టణంలోని దివ్య గార్డెన్స్ లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక నియోజకవర్గ స్థాయి సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం పేదల కొరకు ఎన్నో పథకాలు అమలుపరుస్తుందని అన్నారు. విద్య, వైద్యం, పారిశుద్యం, మౌలిక సదుపాయాలు తదితర అన్ని అంశాల్లో పేదల ఉన్నతికి పాటుపడుతుందని చెప్పారు. త్వరలోనే మరిన్ని కొత్త పథకాలు ప్రారంభిస్తుందన్నారు. 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వచ్చే వారం నుంచి రైతు వారోత్సవాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొంటూ విజయవంతం చేస్తున్నారని అన్నారు.ముమ్ముందు ఇదే ఉత్సాహంతో అన్ని కార్యక్రమాలు విజయవంతం చేయాలని తెలిపారు. మహిళా సంఘాలకు మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డిఓ విజయలక్ష్మి, డిపిఓ శ్రీనివాస్, డిఎంహెచ్ఓ రాజేందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ రామ్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, తదితరు పాల్గొన్నారు.

ప్రతిభ చాటిన బాలికలకు ఘన సన్మానం

చింతపల్లి, మే 2 (నినాదం):
మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన బాలికలను గ్రామ సర్పంచ్ కాసారపు శ్వేత శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సభ్యులు శనివారం ఘనంగా సన్మానించారు. ప్రథమ శ్రేణిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులను అభినందిస్తూ వారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యసభ్యసించి మెరుగైన ఫలితాలు సాధించడం గర్వకారణమని తెలిపారు. 529 మార్కులతో కొదిదాల దేవిక, 519 మార్కులతో ఎడమోని శివాని, 510 మార్కులతో ఎనమోని సుస్మిత, 503 మార్కులతో తోటపల్లి నందిని, 502 మార్కులతో తులసి ప్రతిభ చాటడం అభినం దనీయమన్నారు. ఈ విజయాలు ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రామావత్ లక్ష్మీ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా తమ పాఠశాల పదో తరగతి ఫలితాల్లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధిస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం ఉంచి తమ పిల్లలను చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో సుశిక్షితులైన ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందిస్తున్నారని ఆమె వివరించారు. ఈ సందర్భంగా వరుసగా రెండేళ్లుగా 100 శాతం ఉత్తీర్ణత సాధించడంపై గ్రామ సర్పంచ్ కాసారపు శ్వేత శ్రీనివాస్, వార్డు సభ్యులు ప్రధానోపాధ్యాయురాలు రామావత్ లక్ష్మీని అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుందరయ్య, శ్రీధర్ రావు, ఏడుకొండలు, కిషన్ లాల్, వెంకటయ్య, వినోద్, కృష్ణ, అనంతరెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఫాతిమా, ఉప సర్పంచ్ రెహనా సిద్దిక్ బాబా, వార్డు సభ్యులు చెట్లపల్లి స్వాతి హరిప్రసాద్, జాఫర్, గునుకుల మౌనిక నరేష్, ఎం.డి. అబ్బాస్, మాసని సైదులు, జక్కుల రమేష్, వందసపు ఆంజనేయులు, ప్రదీప్ తదితరులు హాజరై విద్యార్థినులను అభినందించారు.

స్పీకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరిన సర్పంచ్

వికారాబాద్, మే 2(నినాదం):
తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సమక్షం వికారాబాద్ మండలం కామారెడ్డి గూడ గ్రామ సర్పంచ్ శంకరమ్మ, వార్డు సభ్యులు గ్రామానికి చెందిన యువకులు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి సీనియర్ నాయకుడు మహిపాల్ రెడ్డి కరుణాకర్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వరిధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

కాటారం, ఏప్రిల్ 02(నినాదం): కాటారం మండల కేంద్రంతోపాటు కొత్తపల్లి, శంకరాంపల్లి, ధన్వాద గ్రామాల పరిధిలో రైతుల సౌకర్యార్థం వరిధాన్యం కేంద్రాలను శనివారం జిల్లా సహకార అధికారి వాల్య నాయక్, కాటారం వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ పంతకాని తిరుమల ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యంను నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకవచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. మధ్య దళారులను ఆశ్రయించి మోసపోవద్దన్నారు. చివరి గింజ వరకు ధాన్యంను కొనుగోలు చేస్తారని తెలిపారు. కేంద్రాల వద్ద మౌలిక వసతులతోపాటు విక్రయించిన ధాన్యంకు సంబంధించి నగదును బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యేవరకు వ్యవసాయ అధికారులు పూర్తి బాధ్యత తీసుకుంటారన తెలిపారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో పీఏసీఎస్ ప్రత్యేక అధికారి రాజు, సర్పంచ్లు పంతకాని సడవలి, అజ్మీరా కిషన్ నాయక్, మహేశ్, అరుణ స్వామి, ఉపసర్పంచ్లు బాణయ్య, అశోక్, సీతఓ ఎల్ల సతీష్, ఏఈఓతోపాటు వార్డు సభ్యులు, పీఏసీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

కాంట్రాక్టర్స్ కాలనీలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

అభివృద్ధిలో దూసుకుపోతున్న 5వ డివిజన్: కార్పొరేటర్ నూకల సరిత

పాల్వంచ, మే 2(నినాదం):
కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా 5వ డివిజన్ పరిధిలోని కాంట్రాక్టర్స్ కాలనీలో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు శనివారం ఘనంగా శంకుస్థాపన నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ నూకల సరిత సారథ్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్పొరేటర్ సరితతో కలిసి వారు భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మూడ్ గణేష్ మాట్లాడుతూ: "మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్లను ఆదర్శంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. ప్రజల అవసరాలను గుర్తించి, మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నాం. నాణ్యతతో కూడిన పనులను నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించాం." కార్పొరేటర్ నూకల సరిత మాట్లాడుతూ: 5వ డివిజన్ అభివృద్ధిలో మరో ముందడుగు పడిందని, కాంట్రాక్టర్స్ కాలనీ వాసుల చిరకాల కోరికైన సీసీ రోడ్డు నిర్మాణం నేటితో సాకారమవుతోందని హర్షం వ్యక్తం చేశారు. డివిజన్ అభివృద్ధికి సహకరిస్తున్న మేయర్, డిప్యూటీ మేయర్లకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కాలనీ ప్రముఖులు, వార్డు నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

రామగుండం సీఐగా వై. కృష్ణ కుమార్..

- **సర్వీస్‌లో నిష్పక్షపాత ధోరణితో గుర్తింపు**
- **ప్రజలతో సాన్నిహిత్యానికి ప్రాధాన్యం**

రామగుండం ఏప్రిల్ 02 (నినాదం):
రామగుండం పోలీస్ కమిషనరేట్‌కు నూతన సీఐగా వై. కృష్ణ కుమార్ నియమితులయ్యారు. పోలీస్ శాఖలో సుదీర్ఘ అనుభవం కలిగిన ఆయన, ఇప్పటివరకు నిర్వహించిన బాధ్యతల్లో నిష్పక్షపాత ధోరణి, ప్రజాసేవ పట్ల కట్టుబాటు ద్వారా మంచి పేరు సంపాదించుకున్నారు. సమాజంలో శాంతి భద్రతలు కాపాడడంలో కఠిన చర్యలు తీసుకుంటూనే, ప్రజల సమస్యల పరిష్కారానికి సానుకూల దృక్పథంతో ముందుకు సాగడం ఆయన ప్రత్యేకతగా నిలిచింది. గడిచిన కాలంలో వివిధ ప్రాంతాల్లో కీలక కేసులను సమర్థవంతంగా విచారించి నేర నియంత్రణలో తన ముద్ర వేశారు. 2002 బ్యాచ్‌కు చెందిన వై. కృష్ణ కుమార్, పోలీస్ శాఖలో వివిధ హోదాల్లో పనిచేసి విశేష అనుభవాన్ని సంపాదించారు. ఆయన సేవలు అందించిన ప్రతి ప్రాంతంలో క్రమశిక్షణ, నిబద్ధతకు ప్రాధాన్యం ఇస్తూ ప్రజల విశ్వాసాన్ని పొందారు.

వరిధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

కాటారం, ఏప్రిల్ 02(నినాదం):
కాటారం మండల కేంద్రంతోపాటు కొత్తపల్లి, శంకరాంపల్లి, ధన్వాద గ్రామాల పరిధిలో రైతుల సౌకర్యార్థం వరిధాన్యం కేంద్రాలను శనివారం జిల్లా సహకార అధికారి వాల్య నాయక్, కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ పంతకాని తిరుమల ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యంను నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకవచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. మధ్య దళారులను ఆశ్రయించి మోసపోవద్దన్నారు. చివరి గింజ వరకు ధాన్యంను కొనుగోలు చేస్తారని తెలిపారు. కేంద్రాల వద్ద మౌలిక వసతులతోపాటు విక్రయించిన ధాన్యంకు సంబంధించి నగదును బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యేవరకు వ్యవసాయ అధికారులు పూర్తి బాధ్యత తీసుకుంటారన తెలిపారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో పీఏసీఎస్ ప్రత్యేక అధికారి రాజు, సర్పంచ్లు పంతకాని సడవలి, అజ్మీరా కిషన్ నాయక్, మహేశ్, అరుణ స్వామి, ఉపసర్పంచ్లు బాణయ్య, అశోక్, సీతఓ ఎల్ల సతీష్, ఏఈఓతోపాటు వార్డు సభ్యులు, పీఏసీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

దత్తత ప్రక్రియ నిబంధనలకు అనుగుణంగా కొనసాగాలి

- ఎమ్మెల్యే గంద్ర సత్యనారాయణరావు, కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి ప్రతినిధి, మే 02(నినాదం):
దత్తత ద్వారా పిల్లలను పొందాలనుకునే వారు తప్పనిసరిగా నిబంధనల ప్రకారం అధికారిక విధానాల ద్వారా దత్తత తీసుకోవాలని ఎమ్మెల్యే గంద్ర సత్యనారాయణరావు, కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో దత్తత సహాయ కేంద్రం హెల్ప్ డెస్క్‌ను ఎమ్మెల్యే, కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, కలెక్టర్ మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లా, పరిసర ప్రాంతాలలో దత్తత కోరే వారికి సరైన మార్గదర్శకత్వం అందించేందుకు ఈ హెల్ప్ డెస్క్ ఉపయోగపడుతుందని తెలిపారు. పిల్లల హక్కులను పరిరక్షిస్తూ, ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం అధికారికంగా దత్తత ప్రక్రియ ఎలా ఉండాలో తెలియజేయడమే ఈ కేంద్రం ముఖ్య ఉద్దేశమని అన్నారు. మాతృత్వం ఒక వరమని, ఆ వరానికి నోచుకోని వారు లేదా దత్తత ద్వారా పిల్లలను పొందాలనుకునే వారు తప్పనిసరిగా అధికారిక విధానాల ద్వారా దత్తత తీసుకోవాలని, దీని కోసం ఈ సహాయ కేంద్రాన్ని సంప్రదించవచ్చని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి జి. మల్లేశ్వరి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, డీసీపీయూ సోషల్ వర్కర్ కుమార్, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ గుర్రం తిరుపతి, ప్రవీణ్, కళావతి, సాయిరాం, శోభ, శైలజ, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

బొగ్గు ఉత్పత్తి 56 శాతం

మంచిర్యాల, మే 2 (నినాదం): శ్రీరాంపూర్ ఏరియాలో ఏప్రిల్ మాసం 56 శాతం బొగ్గు ఉత్పత్తి సమీదైనట్లు జీఎం శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం జీఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. శ్రీరాంపూర్ ఏరియా ఏప్రిల్ ఉత్పత్తి లక్ష్యం 5,47,500 టన్నులకు గాను 3,07,200 టన్నులు సాధించినట్లు తెలిపారు. ఒక్క ఐ కె 1 ఏ గని మినహా శ్రీరాంపూర్ ఏరియా పరిధిలోని మిగిలిన ఐదు భూగర్భ గనులు వందశాతం ఉత్పత్తి సాధించాయని అన్నారు. ప్రైవేట్ కాంట్రాక్ట్ ఒప్పంద సమస్యలు, డీజిల్ కొరత కారణంగా ఓసీలలో ఆశించిన స్థాయిలో ఉత్పత్తి జరగలేదు అన్నారు. కాగా ఎస్ఆర్పీ ఓసీలో ఇప్పటికే ఒక సంస్థ పనులు కొనసాగుతున్నాయి, మరొక సంస్థ పనుల ప్రారంభం కావాల్సివుంది. ఐకే ఓసీ కీ సైతం టెండర్ల ప్రక్రియ కొనసాగుతోందని త్వరలోనే అక్కడ కూడా ఉత్పత్తి ప్రారంభమవుతుంది అన్నారు. 2026 2027 ఆర్థిక సంవత్సరానికి యాజమాన్యం నిర్దేశించిన 64లక్షల 30 వేల టన్నుల టార్గెట్ సాధనకు ముందస్తు ప్రణాళికలతో అధికారులు , ఉద్యోగులు సమిష్టిగా లక్ష్యసాధనకు కృషిచేస్తామన్నారు. గనుల వారీగా అధికారులు, మైనింగ్ స్టాఫ్, మైన్స్ కమిటీ , సేఫ్టీ కమిటీ , ఉద్యోగులతో కలిసి ఉత్పత్తి సాధనే లక్ష్యంగా సమీక్షాసమావేశాలు తలపెట్టి గురువారం మొదటి సమావేశం ఆర్కె 5 గనిలో నిర్వహించామన్నారు. ఏప్రిల్ మాసంలో భూగర్భగనుల్లో మంచి ఉత్పత్తి జరగగా రానున్న రోజుల్లోనూ భూగర్భ గనుల్లో అదే ఒరవడి కొనసాగిస్తూ ఉపరితల గనుల్లోనూ సమస్యలు చక్కదిద్ది నూటికి నూరు శాతం ఉత్పత్తి సాధనకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీజీఎం (ప) అనిల్ కుమార్, డీజీఎం (ఐ ఈ డి) రాజన్న, సీనియర్ పిఓ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.